| SUBJECT CODE | SUBJECT | PAPER |
|---|---|---|
| **A-21-02** | **PUBLIC ADMINISTRATION** | **II** |

| HALL TICKET NUMBER | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

| QUESTION BOOKLET NUMBER |
|---|
| |

| OMR SHEET NUMBER | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES | NUMBER OF QUESTIONS |
|---|---|---|---|
| 1 HOUR 15 MINUTES | 100 | 24 | 50 |

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

**Candidate's Signature** **Name and Signature of Invigilator**

### Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below** :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily** and must not carry it with you outside the Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question paper booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

### అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.
   **ఉదాహరణ :** (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. **పరీక్ష పూర్తయిన తర్వాత మీ OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి.** వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని, OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్లవచ్చు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

DO NOT WRITE HERE

## PUBLIC ADMINISTRATION

ప్రభుత్వ పాలన

## Paper – II

పేపర్ – II

1. Who, among the following, can be considered as neo-Weberian ?
   (A) Luther Gulick
   (B) P. Sleznick
   (C) Henri Fayol
   (D) Elton Mayo

2. The book "Public Administration in Times of Turbulence" is authored by
   (A) D. Waldo
   (B) R. Presthus
   (C) R. K. Arora
   (D) S. R. Maheswari

3. The distinction between Public Corporation and Government Department is in the area of
   (A) Public accountability
   (B) Legal authorization
   (C) Social responsibility
   (D) Operational efficiency

4. Arrange the following Governor-Generals of India in their chronological order. (Choose the correct answer code)
   1. Warren Hastings
   2. Lord Curzon
   3. Lord Cornwallis
   4. Lord Dalhousie

   **Codes :**
   (A) 1, 4, 3, 2
   (B) 1, 2, 3, 4
   (C) 1, 3, 2, 4
   (D) 1, 3, 4, 2

1. క్రింది వారిలో ఎవరిని 'నయావెబేరియన్'గా భావిస్తారు
   (A) లూథర్ గలిక్
   (B) పి. సెలిజ్నిక్
   (C) హెన్రీ ఫేయాల్
   (D) ఎల్టన్ మేయో

2. "పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ టైమ్స్ ఆఫ్ టర్బు లెన్స్" గ్రంథకర్త పేరు
   (A) డి. వాల్డో
   (B) ఆర్. ప్రిస్థస్
   (C) ఆర్.కె. ఆరోరా
   (D) యస్.ఆర్. మహేశ్వరి

3. పబ్లిక్ కార్పోరేషన్‌కు ప్రభుత్వ శాఖకు మధ్యగల వ్యత్యాసం ఈ విషయంలో ఉంది
   (A) ప్రభుత్వ జవాబుదారీతనం
   (B) చట్టపరమ్మైన అధికారం
   (C) సామాజిక బాధ్యత
   (D) నిర్వహణ సామర్థ్యం

4. దిగువ భారతదేశ గవర్నరు జనరల్‌ల పేర్లను వారి పదవీకాల క్రమంలో అమర్చుము. (సరియైన సమాధానపు కోడును గుర్తించుము)
   1. వారెన్ హేస్టింగ్స్
   2. లార్డ్ కర్జన్
   3. లార్డ్ కార్న్‌వాలిస్
   4. లార్డ్ డల్‌హౌసీ

   కోడ్స్ :
   (A) 1, 4, 3, 2
   (B) 1, 2, 3, 4
   (C) 1, 3, 2, 4
   (D) 1, 3, 4, 2

5. When the Parliament is not in session, the President can issue ordinances under which Article of the Indian Constitution ?

(A) Art. 121 (B) Art. 122

(C) Art. 123 (D) Art. 126

6. Under Article 262 of the Indian Constitution, Inter-State Water Disputes Act was enacted in the year

(A) 1956 (B) 1957

(C) 1958 (D) 1962

7. Match the items in List I with those in List II by choosing the correct code.

| | List-I | | List-II |
|---|---|---|---|
| (A) | Social Equity | 1. | Sala |
| (B) | Cross-cultural administrative studies | 2. | Bazaar-Canteen |
| (C) | Social groups in a developing society | 3. | Comparative Public Administration |
| (D) | Administrative subsystem in a developing society | 4. | New Public Administration |
| (E) | Economic system in Developing Societies | 5. | Clects |
| | | 6. | Human Relations |
| | | 7. | Classical theory |

| Codes : | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 | 5 |
| (B) | 2 | 1 | 5 | 4 | 7 |
| (C) | 5 | 1 | 3 | 6 | 2 |
| (D) | 4 | 3 | 5 | 1 | 2 |

5. పార్లమెంట్ సమావేశం లేని సమయంలో, రాష్ట్రపతికి ఆర్డినెన్సులు ఇచ్చు అధికారం కల్పించు భారత రాజ్యాంగ అధికరణం ఏది ?

(A) Art. 121 (B) Art. 122

(C) Art. 123 (D) Art. 126

6. భారత రాజ్యాంగపు 262 వ అధికరణం క్రింద అంతర్‌రాష్ట్ర జలవివాదాల చట్టంను రూపొందించిన సంవత్సరం ఏది ?

(A) 1956 (B) 1957

(C) 1958 (D) 1962

7. సరియైన కోడును గుర్తించడం ద్వారా పట్టిక I లోని అంశాలను పట్టిక II లోని అంశాలతో జతచేయుము

| | పట్టిక – I | | పట్టిక – II |
|---|---|---|---|
| (A) | సామాజిక సమత | 1. | సాలా |
| (B) | భిన్న సంస్కృతుల పాలనాధ్యయనాలు | 2. | బజార్–క్యాంటిన్ |
| (C) | అభివృద్ధి చెందుతున్న సమాజంలోని సామాజిక సమూహాలు | 3. | తులనాత్మక ప్రభుత్వ పాలన |
| (D) | అభివృద్ధి చెందుతున్న సమాజంలోని పాలనా ఉపవ్యవస్థ | 4. | నూతన ప్రభుత్వ పాలన |
| (E) | అభివృద్ధి చెందుతున్న సమాజంలోని ఆర్థిక వ్యవస్థ | 5. | క్లెక్టులు |
| | | 6. | మానవ సంబంధాలు |
| | | 7. | సంప్రదాయ సిద్ధాంతం |

| కోడ్స్ : | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 | 5 |
| (B) | 2 | 1 | 5 | 4 | 7 |
| (C) | 5 | 1 | 3 | 6 | 2 |
| (D) | 4 | 3 | 5 | 1 | 2 |

**8.** Which of the following taxes are NOT levied and collected by the Union Government ? (Answer by choosing the correct code)

(1) Income tax on Agricultural Income

(2) Excise duty

(3) Import duty

(4) Property tax

**Codes** :

(A) 1 & 4

(B) 2 & 3

(C) 2, 3 & 4

(D) 1, 3 & 4

**9.** 'Pocket Veto' of the President of India refers to

(A) The President giving assent to the Bill passed by Parliament

(B) The President rejecting the Bill passed by the Parliament

(C) The President referring back to the Parliament the Bill passed by it

D) None of the above

**8.** క్రింది వాటిలో యూనియన్ ప్రభుత్వం విధించని, వసూలు చేయని పన్నులు ఏవి ? (తగిన కోడును గుర్తించడం ద్వారా సమాధానమిమ్ము).

(1) వ్యవసాయ ఆదాయంపై ఆదాయపు పన్ను

(2) ఎక్సైజు సుంకం

(3) దిగుమతి సుంకం

(4) ఆస్తి పన్ను

కోడ్స్ :

(A) 1 మరియు 4

(B) 2 మరియ 3

(C) 2, 3 మరియు 4

(D) 1, 3 మరియు 4

**9.** భారత రాష్ట్రపతి 'పాకెట్ వీటో'కు అర్థం

(A) పార్లమెంటు ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి తన సమ్మతిని ప్రకటించడం

(B) పార్లమెంటు ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి తిరస్కరించడం

(C) పార్లమెంటు ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి తిరిగి పార్లమెంటుకే పంపడం

D) పైవేవీ కావు

10. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). Read them carefully and choose the correct code to give the correct answer in the context of these two statements.

**Assertion (A)** : The average human being prefers to be directed and avoids responsibility.

**Reason (R)** : The average human being under proper conditions not only accepts but seeks responsibility.

**Codes** :

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true and (R) is false

(D) (A) is false and (R) is true

10. క్రింద రెండు ప్రకటనలున్నవి అవి ఒకటి ప్రతిపాదన Assertion (A) మరియు రెండు హేతువు Reason (R). వీటిని దృష్టిలో ఉంచుకొని సరియైన కోడును గుర్తించండి

**ప్రతిపాదన (A)** : సగటు మానవుడు ఆజ్ఞా బద్ధుడు కావడానికి మరియు బాధ్యతను తప్పించుకోవడానికి మొగ్గు చూపుతాడు

**కారణం (R)** : సరియైన పరిస్థితుల్లో సగటు మానవుడు బాధ్యతను స్వీకరించడమే కాకుండా కోరుకుంటాడు కూడా

కోడ్స్ :

(A) (A) మరియు (R) రెండూ విడి విడిగా సరియైనవి మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవే కాని (R), (A) కు సరియైన వివరణకాదు

(C) (A) ఒప్పు మరియు (R) తప్పు

(D) (A) తప్పు మరియు (R) ఒప్పు

11. Which one of the following books is written by P. Sleznick ?

(A) The Functions of the Executive

(B) The Administrative State

(C) New Patterns of Management

(D) Leadership and Administration

12. Identify the correct sequence in social research

(A) Objectives of the study, data analysis, data collection

(B) Data collection, objectives of the study, data analysis

(C) Objectives of the study, data collection, data analysis

(D) Data analysis, data collection, objectives of the study

13. Deliberate increase in public expenditure over public revenue in budget is known as

(A) Public Debt

(B) Fiscal Deficit

(C) Deficit Financing

(D) Market Borrowings

14. Which one of the following schools does not subscribe to the managerial view of administration ?

(A) Neo classical school

(B) Scientific Management

(C) Behavioural school

(D) Public Policy school

11. క్రింది వాటిలో పిలిఫ్ సెలిజ్‌నిక్ రచించిన గ్రంథమేది ?

(A) ద ఫంక్షన్స్ ఆఫ్ ద ఎగ్జిక్యూటివ్

(B) ద అడ్మినిస్ట్రేటివ్ స్టేట్

(C) న్యూ పాటర్న్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్

(D) లీడర్‌షిప్ అండ్ అడ్మినిస్ట్రేషన్

12. సామాజిక పరిశోధనలోని సరియైన క్రమాన్ని గుర్తించండి

(A) అధ్యయన లక్ష్యాలు, దత్తాంశ విశ్లేషణ, దత్తాంశ సేకరణ

(B) దత్తాంశ సేకరణ, అధ్యయన లక్ష్యాలు, దత్తాంశ విశ్లేషణ

(C) అధ్యయన లక్ష్యాలు, దత్తాంశ సేకరణ, దత్తాంశ విశ్లేషణ

(D) దత్తాంశ విశ్లేషణ, దత్తాంశ సేకరణ, అధ్యయన లక్ష్యాలు

13. బడ్జెట్‌లో ప్రభుత్వ ఆదాయం కంటే ప్రభుత్వ వ్యయాన్ని కావాలని పెంచడాన్ని ఏమంటారు ?

(A) ప్రభుత్వ రుణం

(B) ద్రవ్య లోటు

(C) లోటు ద్రవ్య విధానం

(D) మార్కెటు రుణాల సేకరణ

14. ఈ దిగువ వానిలో పాలనాదృక్పథంగా నిర్వహణా దృక్పథాన్ని బలపరచనిది ఏది ?

(A) నవ్య సంప్రదాయ దృక్పథం

(B) శాస్త్రీయ నిర్వహణ

(C) ప్రవర్తనా వాద దృక్పథం

(D) ప్రభుత్వ విధాన దృక్పథం

**15.** Which one of the following is true of 'validity' ?

(A) Samples

(B) Measures

(C) Research design

(D) Causal propositions

**16.** Match the contents in 'A' with those in 'B' by choosing the correct code

| **"A"** (Committee on) | **"B"** (Chairman) |
|---|---|
| 1. Corporate Governance | A. Naresh Chandra |
| 2. Criminalization of politics | B. Kelkar |
| 3. Disinvestment of Public sector undertakings share | C. G.V.Ramakrishna |
| | D. N.N. Vohra |

**Codes** :

| | 1 | 2 | 3 |
|---|---|---|---|
| (A) | A | D | C |
| (B) | A | B | C |
| (C) | B | D | C |
| (D) | B | A | C |

**17.** Who, among the following, was not the Chairman of the Finance Commission ?

(A) K. C. Pant

(B) K. Brahmananda Reddy

(C) C. Subramanian

(D) Y. V. Reddy

**15.** క్రింది వాటిలో 'చెల్లుబాటు'కు సంబంధించి ఏది సరియైనది ?

(A) ప్రతిచయనాలు

(B) కొలమానాలు

(C) పరిశోధన నమూన

(D) కార్యకారణ ప్రతిపాదనలు

**16.** సరియైన జవాబు కోడ్ (సంకేతం)తో 'A' లోని అంశాలను 'B' లోని అంశాలతో సరిగ్గా జతపర్చండి.

| **"A"** (దీనిపై నియమించిన కమిటి) | **"B"** (అధ్యక్షుడు) |
|---|---|
| 1. కార్పోరేట్ గవర్నెన్స్ | A. నరేష్ చంద్ర |
| 2. రాజకీయాల నేర మయీకరణ | B. కేల్ కర్ |
| 3. ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణ | C. జి.వి. రామకృష్ణ |
| | D. ఎన్.ఎన్. వొహ్రా |

కోడ్స్ :

| | 1 | 2 | 3 |
|---|---|---|---|
| (A) | A | D | C |
| (B) | A | B | C |
| (C) | B | D | C |
| (D) | B | A | C |

**17.** క్రింది వారిలో ఆర్థిక సంఘం అధ్యక్షుడు కానిది ఎవరు ?

(A) కె.సి. పంత్

(B) కె. బ్రహ్మానందరెడ్డి

(C) సి. సుబ్రమనియన్

(D) వై.వి. రెడ్డి

**18.** Article 243-I (74th Constitutional Amendment) of the Indian Constitution deals with

(A) Elections to Municipalities

(B) State Level Finance Commission

(C) Committee for District Planning

(D) Reservation of seats for women

**19.** "Organization is a system of consciously coordinated activities" is a view stated by

(A) F.W. Taylor

(B) H.A. Simon

(C) Max Weber

(D) Chester Barnard

**20.** According to H. A. Simon programmed decisions are

(A) Pre-determined

(B) Adhoc choices

(C) Routine and repetitive

(D) None of the above

**21.** In Kautilya's 'Arthasastra', 'dharma' refers to

(A) Administration of religious edicts

(B) Administration of law and justice

(C) Punishment to wrong-doers

(D) All the above

**18.** భారత రాజ్యాంగలోని 243-I అధికరణం (74వ రాజ్యాంగ సవరణ) దేనికి సంబంధించినది ?

(A) పురపాలక సంఘాల ఎన్నికలు

(B) రాష్ట్రస్థాయి ఆర్థిక సంఘం

(C) జిల్లా స్థాయి ప్రణాళికా సంఘం

(D) స్త్రీలకు సీట్ల రిజర్వేషన్లు

**19.** "వ్యవస్థ అంటే ఉద్దేశ పూర్వకంగ సమన్వయ పరచబడే కార్యకలాపాలు" అని ఎవరు చెప్పారు ?

(A) ఎఫ్. డబ్ల్యు. టేలర్

(B) ఎచ్. ఎ. సైమన్

(C) మాక్స్ వెబర్

(D) చెస్టర్ బర్నార్డ్

**20.** ఎచ్.ఎ.సైమన్ ప్రకారం కార్యక్రమీకరించిన నిర్ణయాలు అంటే

(A) పూర్వ నిర్ధారితాలు

(B) తాత్కాలిక ఎంపికలు

(C) దైనికత, పునరావృతి గలవి

(D) పైవేవీ కావు

**21.** కౌటిల్యుని 'అర్థశాస్త్రం'లో 'ధర్మ' అంటే

(A) మతశాసనాల పాలన

(B) చట్టాలు న్యాయ పాలన

(C) దోషులను శిక్షించుట

(D) పైవి అన్నీ

22. Which one of the following is NOT correctly matched ?

(A) New Public Administration – D. Waldo

(B) Development Administration – Edward Weidner

(C) Comparative Public Administration – Vincent Ostrom

(D) Critical Theory – Jurgen Habermas

23. The Zonal Councils have been established by

(A) Article 263 of the Constitution

(B) Zonal Councils Act

(C) An order of the President of India

(D) States Reorganization Act

24. Formalism is referred as

(A) Bazaar-Canteen Economic system

(B) Prevalence of Clects

(C) Existence of undifferentiated structures

(D) The degree of discrepancy between prescribed norms and actual practice

25. Prismatic society is characterized by (Choose the correct answer code)

1. Elite domination
2. Poly-normativism
3. Institutionalization
4. Universalism

**Codes** :

(A) 1, 3 (B) 1, 2

(C) 2, 4 (D) 1, 4

22. ఈ దిగువ వానిలో ఏది సరిగ్గా జతపరచలేదు ?

(A) నూతన ప్రభుత్వ పాలనా శాస్త్రం – డి.వాల్డో

(B) ప్రగతి పాలన – ఎడ్వర్డ్ వీడ్నర్

(C) తులనాత్మక ప్రభుత్వపాలనా శాస్త్రం – విన్సెంట్ ఆస్ట్రమ్

(D) క్రిటికల్ సిద్ధాంతము – జూర్గెన్ హెబర్మాస్

23. ప్రాంతీయ మండలం ఏర్పాటు దేని ద్వారా జరిగింది ?

(A) రాజ్యాంగ 263 వ అధికరణం

(B) ప్రాంతీయ మండళ్ళ చట్టం

(C) భారత రాష్ట్రపతి ఉత్తర్వు

(D) రాష్ట్రపునర్వ్యవస్థీకరణ చట్టం

24. లాంఛనత్వం సూచించునది

(A) బజార్–క్యాంటీన్ ఆర్థిక వ్యవస్థను

(B) క్లెక్టుల ఉనికిని

(C) ప్రత్యేకీకరణ చెందని నిర్మాణాల ఉనికి

(D) నిర్దేశించిన నియమాలకు మరియు వాస్తవ ఆచరణకు మధ్యగల వ్యత్యాసం స్థాయి

25. పారదర్శనిక సమాజానికి ఏ లక్షణాలు ఉంటాయో సరియైన కోడును గుర్తించి తెలుపుము

1. శిష్టుల ఆధిక్యత
2. బహుళ ప్రమాణాల వాదం
3. సంస్థీకరణం
4. సార్వత్రికత

కోడ్స్ :

(A) 1, 3 (B) 1, 2

(C) 2, 4 (D) 1, 4

26. Who among the followings prepared the background paper on 'criteria of relevance' as a frame of reference for comparative study of administration ? (Answer by choosing the correct code)

1. F. W. Riggs
2. Herbert Simon
3. Wallace Syrae
4. Herbert Kaufman

**Codes** :

(A) 1, 3
(B) 2, 3
(C) 2, 4
(D) 3, 4

27. Which of the following, according to F. Herzberg, can be identified as 'satisfiers' ? (Answer by choosing the correct code).

1. Achievement
2. Responsibility
3. Salary
4. Recognition

**Codes** :

(A) 1, 2, 3, 4
(B) 1, 2, 3
(C) 1, 2, 4
(D) 2, 3, 4

26. తులనాత్మక పాలనాధ్యయనాలకై నిర్మితిగా ఉపయుక్త ప్రాతిపాదిక నేపథ్య పత్రమును తయారుచేసిన వారెవరు ? (తగిన కోడును గుర్తించడం ద్వారా సమాధానమిమ్ము).

1. ఎఫ్.డబ్ల్యు. రిగ్స్
2. హెర్‌బర్ట్ సైమన్
3. వాలేస్ సైరే
4. హెర్‌బర్ట్ కాఫ్‌మన్

కోడ్స్ :

(A) 1, 3
(B) 2, 3
(C) 2, 4
(D) 3, 4

27. క్రింది వాటిలో హెర్జ్‌బర్గ్ ప్రకారం 'సంతృప్తి కారకాలు' ఏవి ? (తగిన కోడును గుర్తించడం ద్వారా సమాధానమిమ్ము).

1. సాధన
2. బాధ్యత
3. వేతనం
4. గుర్తింపు

కోడ్స్ :

(A) 1, 2, 3, 4
(B) 1, 2, 3
(C) 1, 2, 4
(D) 2, 3, 4

**28.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). After reading them carefully choose the correct code.

**Assertion (A)** : Integration requires high intelligence, perception and inventiveness.

**Reason (R)** : If intelligence and inventiveness are absent, conflicts cannot be resolved.

**Codes** :

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

**29.** Which of the following steps, according to M.P. Follett, are important in giving orders ? (Answer by choosing the correct code)

(1) A conscious attitude

(2) An experimental attitude

(3) Pooling of results

(4) The environment of giving orders

**Codes** :

(A) 1, 2, 4

(B) 2, 3, 4

(C) 1, 2, 3

(D) 1, 3, 4

**28.** క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించడం ద్వారా సమాధానము ఇవ్వుము

**ప్రతిపాదన (A)** : ఐక్యీకరణకు కావలసింది ఉన్నతస్థాయి తెలివితేటలు, భావనాశక్తి మరియు అన్వేషకత

**హేతువు (R)** : తెలివితేటలు మరియు అన్వేషకత లోపిస్తే ఘర్షణలను పరిష్కరించ లేము

కోడ్స్ :

(A) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవి మరియు (R), (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవి కాని (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

**29.** ఆజ్ఞలిచ్చుటకు యమ్.పి.ఫోలెట్ ప్రకారం యీదిగువ చర్యలలో ముఖ్యమైనవేవి ? (సరియైన సమాధానమున్న కోడును గుర్తింపుము)

(1) ఉద్దేశ్యపూర్వక దృక్పథం

(2) ప్రయోగాత్మక దృక్పథం

(3) ఫలితాల కూర్పు

(4) ఆజ్ఞలిచ్చుటకు గల పర్యావరణం

**కోడ్స్ :**

(A) 1, 2, 4

(B) 2, 3, 4

(C) 1, 2, 3

(D) 1, 3, 4

**30.** Administrative management, bureaucratic theory and scientific management are associated with

(A) Classical theory of organization

(B) Organization behaviour theory

(C) Open model theory of organization

(D) None of the above

**31.** Match the items in List I with those in List II by choosing the correct code :

| List-I | List-II |
|---|---|
| A. Guardian bureaucracy | 1. Rule by officials chosen on the basis of qualification and merit |
| B. Caste bureaucracy | 2. Rule by politician |
| C. Patronage bureaucracy | 3. Position in an ideal state |
| D. Merit bureaucracy | 4. Rule by officials chosen from higher caste/class |
| | 5. Rule by official chosen through spoil system |

| Codes : | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 5 | 1 | 2 | 3 |
| (B) | 1 | 2 | 4 | 5 |
| (C) | 3 | 4 | 5 | 1 |
| (D) | 4 | 2 | 1 | 3 |

**30.** పాలనా నిర్వహణ, ఉద్యోగస్వామ్య సిద్ధాంతము మరియు శాస్త్రీయ నిర్వహణలు దేనికి సంబంధించినవి ?

(A) వ్యవస్థల సంప్రదాయ సిద్ధాంతము

(B) వ్యవస్థా వర్తన సిద్ధాంతము

(C) బహిరంగ వ్యవస్థ నమూనా సిద్ధాంతము

(D) పైవి ఏవీ కావు

**31.** జాబితా I ని జాబితా II తో సరియైన సమాధానము గల కోడును ఎంచుకొని జతచేయుము

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| A. సంరక్షణ ఉద్యోగస్వామ్యం | 1. అర్హత, యోగ్యత ప్రాతిపదిక ఎంపిక చేయబడిన ఉద్యోగస్తుల పాలన |
| B. కుల ఉద్యోగస్వామ్యం | 2. రాజకీయ నాయకుల పాలన |
| C. పోషక ఉద్యోగస్వామ్యం | 3. ఆదర్శ రాజ్యంలోని స్థితి |
| D. యోగ్యత ఉద్యోగస్వామ్యం | 4. ఉన్నత కులాలు, వర్గాల నుంచి ఎంచుకోబడిన ఉద్యోగులచే పాలన |
| | 5. విజేతృ భాగ వ్యవస్థోద్యోగ్యుల పాలన |

| కోడ్స్ : | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 5 | 1 | 2 | 3 |
| (B) | 1 | 2 | 4 | 5 |
| (C) | 3 | 4 | 5 | 1 |
| (D) | 4 | 2 | 1 | 3 |

**32.** The statement, "It is getting to be harder to run a constitution, than frame one" was made by

(A) Abraham Lincoln

(B) Dr. Baba Saheb Ambedkar

(C) Jawaharlal Nehru

(D) Woodrow Wilson

**33.** Rural-urban divide in local government in India is the

(A) Legacy of freedom struggle

(B) British legacy

(C) Result of the 73rd Constitutional Amendment Act

(D) Result of Convention

**34.** Which, among the following, are centrally sponsored schemes ? (Answer by choosing the correct code)

(1) Integrated Wastelands Development Programme

(2) Sampoorna Grameen Rozgar Programme

(3) State Rural Roads Development Agency

(4) Swarnajayanti Gram Swarozgar Yojana

**Codes** :

(A) 1, 2, 3, 4

(B) 1, 2

(C) 3, 4

(D) 2, 3, 4

**32.** 'రాజ్యాంగ రూపకల్పన కన్నా దాని అమలు జటిలంగా మారుతుంది' అనే ప్రకటన చేసిన దెవరు ?

(A) అబ్రహమ్ లింకన్

(B) డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్

(C) జవహర్‌లాల్ నెహ్రూ

(D) ఉడ్రో విల్సన్

**33.** భారతదేశంలో గ్రామీణ, పట్టణ స్థానిక ప్రభుత్వాల విభజన అనేది

(A) స్వాతంత్రోద్యమ వారసత్వము

(B) బ్రిటీష్‌వారసత్వము

(C) 73 వ రాజ్యాంగ సవరణ చట్టం ఫలితము

(D) సంప్రదాయానుసారముగా వచ్చినది

**34.** క్రింది వాటిలో కేంద్ర ప్రాయోజిత పథకాలేమిటో సరియైన కోడును గుర్తించి తెలుపుము

(1) సమీకృత బీడు భూవముల అభివృద్ధి కార్యక్రమం

(2) సంపూర్ణ గ్రామీణ ఉపాధి కార్యక్రమం

(3) రాష్ట్ర గ్రామీణ రోడ్ల అభివృద్ధి ఏజన్సీ

(4) స్వర్ణ జయంతి గ్రామీణ స్వయం ఉపాధికల్పన యోజన

కోడ్స్ :

(A) 1, 2, 3, 4

(B) 1, 2

(C) 3, 4

(D) 2, 3, 4

**35.** Identify the chronological order in which the following commissions were established in India by choosing the correct code

(1) National Commission for Scheduled Tribes

(2) National Commission for Backward Classes

(3) National Commission for Women

**Codes** :

(A) 1, 2, 3 (B) 3, 2, 1

(C) 1, 3, 2 (D) 3, 1, 2

**36.** Which one of the following IS NOT the objective of National Urban Information System Scheme ?

(A) Urban Spatial Information System

(B) Housing and Household statistics

(C) Vital statistics

(D) National Urban Data Bank and Indicators

**37.** Identify the correct sequence of the following words as they appear in the preamble to the Indian Constitution by choosing the correct answer code.

(1) Sovereign

(2) Democratic

(3) Secular

(4) Republic

(5) Socialist

**Codes** :

(A) 1, 3, 4, 2, 5

(B) 1, 4, 5, 2, 3

(C) 1, 5, 4, 2, 3

(D) 1, 5, 3, 2, 4

**35.** సరియైన కోడును గుర్తించడం ద్వారా క్రింది కమీషన్లను వాటి నియామకపు సంవత్సరాల కాలక్రమంలో అమర్చుము

(1) షెడ్యూల్డు తెగల జాతీయ కమీషను

(2) వెనుకబడిన తరగతుల జాతీయ కమీషను

(3) జాతీయ మహిళా కమీషను

**కోడ్స్ :**

(A) 1, 2, 3 (B) 3, 2, 1

(C) 1, 3, 2 (D) 3, 1, 2

**36.** క్రింది వాటిలో జాతీయ పట్టణ సమాచార వ్యవస్థ పథకం (National Urban Information System Scheme) లక్ష్యాలలో లేనిదేది ?

(A) పట్టణ స్థలాల సమాచార వ్యవస్థ

(B) గృహ నిర్మాణాల, కుటుంబాల గణాంకాలు

(C) జీవ గణాంకాలు

(D) జాతీయ పట్టణ సమాచార బ్యాంకు మరియు సూచికలు

**37.** భారత రాజ్యాంగ ప్రవేశికలో గల క్రింది పదాలను వాటి వరస క్రమంలో గుర్తించడానికై సరియైన కోడును ఎంచుకొనుము

(1) సర్వసత్తాక

(2) ప్రజాస్వామిక

(3) లౌకిక

(4) గణతంత్రం

(5) సామ్యవాద

కోడ్స్ :

(A) 1, 3, 4, 2, 5

(B) 1, 4, 5, 2, 3

(C) 1, 5, 4, 2, 3

(D) 1, 5, 3, 2, 4

**38.** Which one of the following committees recommended constitutional status for the Panchayati Raj ?

(A) Balwantrai Mehta Committee

(B) Santhanam Committee

(C) L. M. Singhvi Committee

(D) G.V.K. Rao Committee

**39.** The responsibility for conducting census operations in a district rests with

(A) The Chief Electoral Officer of the State

(B) The District Collector

(C) The Chief Secretary

(D) The District Superintendent of Police

**40.** The grapevine is

(A) A hierarchy of informal relations

(B) Tendency of people to cut across formal channels of Communication

(C) An informal channel of Communication within a formal organization

(D) A secret channel of Communication

**38.** పంచాయితీ రాజ్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి ఉండాలని సిఫారసు చేసిన కమిటీ ఏది ?

(A) బల్వంతరాయ్ మెహతా కమిటీ

(B) సంతానం కమిటీ

(C) యల్.యం. సింఘ్వి కమిటీ

(D) జి.వి.కె. రావు కమిటీ

**39.** జిల్లా స్థాయిలో జనాభా లెక్కల సేకరణ బాధ్యత ఎవరిది ?

(A) రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిది

(B) జిల్లా కలెక్టరుది

(C) ముఖ్య కార్యదర్శిది

(D) జిల్లా పోలీసు సూపరింటెండెంటుది

**40.** గ్రేప్‌వైన్ అనగా

(A) లాంఛన ప్రాయంకాని సంబంధాల క్రమానుగత శ్రేణి

(B) లాంఛన ప్రాయముగు ప్రసారాల ఏర్పాట్లను విస్మరించి వ్యవహరించే ప్రజల నైజము

(C) లాంఛన వ్యవస్థలో ఉండే లాంఛనప్రాయంకాని ప్రసార మార్గం

(D) ప్రసారాలకై ఏర్పరచిన ఒక రహస్య మార్గం

41. Given below are two statements, one labeled as Assertion (A) and the other labeled as Reason (R). In the context of these two choose the correct answer code.

**Assertion (A)** : The Public Accounts Committee was first set up in the year 1925.

**Reason (R)** : The Public Accounts Committee examines the report of the Controller General of Accounts

**Codes** :

(A) Both (A) and (R) are individually true and (R) is the correct explanation of (A)
(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)
(C) (A) is true but (R) is false
(D) (A) is false but (R) is true

42. The district as a unit of administration in India is similar to the pattern of
(A) Prefecture in France
(B) Canon in France
(C) Borough in U.K.
(D) Department in U.S.A.

43. A Parliamentary Committee submits its report to
(A) The Speaker
(B) The President
(C) The Prime Minister
(D) The Attorney General of India

41. ఈ దిగువ రెండు ప్రకటనలున్నవి ఒకటి ప్రతిపాదన Assertion (A), రెండవది హేతువు Reason (R) వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానపు కోడును గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : ప్రభుత్వ ఖాతాల సంఘం తొలిసారి 1925 లో నెలకొల్పబడినది

**హేతువు (R)** : ప్రభుత్వఖాతాల సంఘం కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఎకౌంట్స్ యొక్క నివేదికను పరిశీలిస్తుంది

కోడ్స్ :

(A) (A), (R) రెండు విడివిడిగా సరియైనవి మరియు (R), (A) కు సరియైన వివరణ
(B) (A), (R) రెండు విడివిడిగా సరియైనవే కాని (R), (A) కు సరియైన వివరణ కాదు
(C) (A) ఒప్పు కాని (R) తప్పు
(D) (A) తప్పు కాని (R) ఒప్పు

42. భారతదేశంలో జిల్లా పాలనా యూనిట్‌గా ఉండే పద్ధతి ఈ పద్ధతిని పోలి ఉంది
(A) ఫ్రాన్సులోని ప్రిఫెక్చర్
(B) ఫ్రాన్సులోని క్యానన్
(C) ఇంగ్లాండులోని బరో
(D) అమెరికాలోని డిపార్ట్‌మెంటు

43. పార్లమెంటరీ కమిటీ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది ?
(A) స్పీకర్‌కు
(B) రాష్ట్రపతికి
(C) ప్రధానమంత్రికి
(D) భారత అటార్నీ జనరల్‌కు

**44.** Plowden Committee Report of 1961 is associated with

(A) Planning, Programming, Budget system

(B) Performance Budgeting

(C) Zero based budgeting

(D) All the above

**45.** Who said "All administration today is political since it must be responsive to the public interest" ?

(A) Brain Chapman

(B) Paul Appleby

(C) Margret Thatcher

(D) Ronald Reagan

**46.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two choose the correct answer code.

**Assertion (A)** : Administrative courts/tribunals settle cases between citizen and administration

**Reason (R)** : Ordinary courts deal with civil and criminal offences.

**Codes** :

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true but (R) is false

(D) (A) is false but (R) is true

**44.** 1961 వ సంవత్సరపు ప్లౌడన్ కమిటీ నివేదిక దేనికి సంబంధించినది ?

(A) ప్రణాళిక కార్యక్రమీకరణ, బడ్జెట్ విధానం

(B) నిర్వర్తనాధార బడ్జెట్ విధానం

(C) జీరో ఆధారిత బడ్జెట్ (శూన్యాధారిత బడ్జెట్)

(D) పైన పేర్కొన్న అన్నింటికి

**45.** ''ప్రజా ప్రయోజనంనకు జవాబుదారిగా ఉండాలి గనుక నేడు పాలన మొత్తం రాజకీయమే'' అని చెప్పినదెవరు ?

(A) బ్రైన్ చాప్‌మన్

(B) పౌల్ ఆపిల్ బి

(C) మార్గరెట్ థాచర్

(D) రొనాల్డ్ రీగన్

**46.** క్రింద రెండు ప్రటనలున్నవి ఒకటి ప్రతిపాదన Assertion (A) రెండువది హేతువు Reason (R) వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన సమాధానముగల కోడును గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : పాలనకు పౌరులకు మధ్యగల వివాదాలను పాలానా న్యాయస్థానాలు పరిష్కరించును

**హేతువు (R)** : సివిల్, క్రిమినల్ నేరాలకు చెందిన వివాదాలను సాధారణ న్యాయ స్థానాలు పరిష్కరిస్తాయి

కోడ్స్ :

(A) (A), (R) రెండూ విడివిడిగా సరియైనవే మరియు(R), (A) కు సరియైన వివరణ

(B) (A), (R)రెండూ విడివిడిగా సరియైనవే (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

47. The modern age has seen the emergence of
  (A) Democratic state
  (B) Welfare state
  (C) Administrative state
  (D) Laissez-faire state

Read the following paragraph and answer the questions from **48** to **50** based on your understanding of these paragraphs.

While the terms e-government has only been in general use in the past five years, the phenomenon has been developing since the mid-1980 s.

E-Government can be described as arising from the interactions between three separate sets of forces, each of which has gone through its own evolution: ICTs, management concepts and government itself. A notable feature is that most of the technological innovation and new thinking in management practices has occurred outside government – especially in the private sector – while government has been significantly influenced by external forces, notably the needs and capacities of the public. In that sense, e-government is still an evolving concept as governments increasingly come to terms with its characteristics and tools, it is likely to undergo significant further evolution.

47. ఆధునిక యుగం దేని ఆవిర్భావాన్ని వీక్షించింది ?
  (A) ప్రజస్వామ్య రాజ్యం
  (B) సంక్షేమ రాజ్యం
  (C) పాలనా రాజ్యం
  (D) జోక్యరహిత రాజ్యం

కింద ఇవ్వబడిన వ్యాఖ్యానాన్ని చదివి మీ అవగాహన ఆధారంగా **48** నుండి **50** వ ప్రశ్నల వరకు సమాధానాలివ్వండి.

ఎలక్ట్రానిక్ పాలన అనే పదం గత అయిదు సంవత్సరాల నుండి సాధారణ పరిభాషలో వాడబడుతున్నప్పటికి, ఈ దృగ్విషయం 1980 వ దశకం మధ్య నుండే అభివృద్ధి చెందింది. ఎలక్ట్రానిక్ పాలన మూడు ప్రత్యేక రంగాలలో ఏర్పడిన పరిణామాల కలయిక అని విశ్లేషించవచ్చు. అవి సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం నిర్వహణ దృక్పథాలు మరియు ప్రభుత్వ రంగంలో సంభవించిన మార్పులు ప్రధానమైన అంశం ఏమంటే సాంకేతిక ఆవిష్కరణలు, నిర్వహణ పద్ధతులలో ఏర్పడిన మార్పులన్నీ ప్రభుత్వ రంగం బయట ప్రత్యేకించి ప్రైవేటు రంగంలో జరిగాయి. వీటితో పాటు ప్రజల అవసరాలు, సామర్థ్యాలలో వచ్చిన మార్పులన్నీ ప్రభుత్వంపై ప్రభావం చూపి ఈ భావన ఏర్పాటుకు దోహద పడ్డాయి. ఈ కోణం నుండి చూపినప్పుడు ఎలక్ట్రానిక్ ప్రభుత్వం ఇంకా పరిణామ క్రమంలోనే ఉన్న భావనగా గుర్తించవలసి ఉంటుంది. ప్రభుత్వ లక్షణాలలోను, పని పద్ధతులలోను మరింతగా మార్పులు రావలసిన అవసరం వున్నందున, ఈ భావన పరిపూర్తిగావడానికి మరింత సమయం పడుతుంది.

In the past 15 years, a startling progression of technological changes has been absorbed into government and increasingly into daily living. A summary list would include half a dozen major developments. An early stage was the convergence of computing and telecommunications, resulting in the widespread adoption of distributed computing on the client-server model. This had the effect of putting personal computers on the desktops and the travel luggage of a widening circle of public servants and transforming them into their own typists and file clerks. This was followed by the adoption on the internet in particular e-mail – outside academic and military circles. In 1994, the world wide web consortium was launched using technologies involving extensive use of graphical as well as textual material and offering the potential for simpler access to the internet. In short order, these followed the development of government websites and web-based information provision and service delivery, making possible two-way on-line transactions between government and citizens and external access to government data bases.

గత పదిహేను సంవత్సరాలుగా ఆశ్చర్యకరంగా జరిగిన సాంకేతిక మార్పులు ప్రభుత్వ పని తీరులో, రోజువారి జీవన విధానంలోను విస్తృతంగా ప్రవేశించాయి. సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే, సుమారు ఒక అరడజను ప్రధాన పరిణామాలను ఇందుకు సంబంధించి గుర్తించవచ్చు. ఈ క్రమంలో మొదటగా కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అనుసంధానత ఫలితంగా కంప్యూటర్ ఆధార ఆశ్రిత అవసరాల కనుగుణ్యమైన నమూనాకు విస్తృత స్థాయి ఆమోదం లభించింది. దీని ఫలితమే వ్యక్తిగత కంప్యూటర్లు డెస్క్‌టాప్ కంప్యూటర్లు ఆవిర్భవించడమే గాక, చివరకు ఇవి వ్యక్తిగత అవసరంగా, ప్రమాణాలలో భాగంగా మారి పై స్థాయి అధికారులు క్రింది స్థాయి టైపిస్టులు, సహాయకుల పనిని తమకు తామే చేసుకొనే దశ వరకు చేరింది. వీటి కొనసాగింపుగా అంతర్జాలం, ఇ–మెయిల్ వంటి పద్ధతులు మిలటరీ విద్యా విషయక రంగాల బయట ఆవిష్కరించబడి అవి లేనిదే పని జరుగని అత్యావశ్యకాలుగా రూపాంతరం చెందాయి. 1994, లో ఏర్పడిన వరల్డ్ వైడ్ వెబ్ కన్సోర్షియం (విశ్వవ్యాప్త అంతర్జాల అల్లికల సమాఖ్య) విస్తృతంగా వాడుకలో వున్న గ్రాఫిక్స్, టెక్స్ట్ మెటీరియల్‌ను అంతర్జాలం ద్వారా సులభంగా అందుకునే పద్ధతి కోసం ఏర్పాటు చేయబడింది. సంక్షిప్త పరిభాషలో, ఈ పరిణామాలన్నింటి ఫలితంగా ప్రభుత్వ వెబ్‌సైట్ల ఏర్పాటు, వెబ్ ఆధారిత సమాచార పరిగ్రహణం, సర్వీసుల వితరణ, ప్రభుత్వం–పౌరుల మధ్య ఉభయ మార్గ అంతర్జాల సమాచార సేకరణ, ప్రభుత్వ సమాచార సంగ్రహ నిధిని ఎక్కటి నుండైనా అందుకునే వెసులుబాటు కల్పించబడింది.

48. E-government evolved from the interactions between different set of forces that include :

(A) Computer Technology, Management and Robotics

(B) Software, Hardware and Internet

(C) Information and Communication Technology, Management Concept and Private sector

(D) Government, ICT and Management Concepts

49. Technological innovations and new thinking in management practices have occurred at

(A) Defence level

(B) Academic level

(C) Government level

(D) Outside Government level

50. The World Wide Web consortium was launched with the main objective of

(A) Development of Government Websites

(B) Web based Information

(C) Two-way on-line transaction

(D) Simpler access to internet

48. ఎలక్ట్రానిక్ పాలన ఏ మూడు విభిన్న రంగాలలో ఏర్పడిన పరిణామాల కలయిక వల్ల ఆవిర్భవించింది ?

(A) కంప్యూటర్ టెక్నాలజీ, నిర్వహణ, రాబోటిక్స్

(B) సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, అంతర్జాలం

(C) సమాచార ప్రసార సాంకేతికత, నిర్వహణ భావనలు, ప్రైవేట్‌రంగం

(D) ప్రభుత్వం, సమాచార ప్రసార సాంకేతికత, నిర్వహణ భావనలు

49. సాంకేతిక ఆవిష్కరణలు, నిర్వహణలోని నూతన దృక్కోణం పద్ధతులు మొదటగా ఏర్పడిన రంగం

(A) రక్షణ రంగం

(B) విద్యా విషయిక రంగం

(C) ప్రభుత్వ రంగం

(D) ప్రభుత్వేతర రంగాలు

50. వరల్డ్ వైడ్ వెబ్ కన్సోర్షియం ఏర్పాటు చేయటం యొక్క ప్రధాన లక్ష్యం

(A) ప్రభుత్వ వెబ్ సైట్ల అభివృద్ధి

(B) వెబ్ ఆధారిత సమాచారం

(C) ఉభయ మార్గ ఆన్‌లైన్ వ్యవహారాలు

(D) అంతర్జాలానికి సులభ అందుబాటు పద్ధతి

**Space for Rough Work**

**Space for Rough Work**

**Space for Rough Work**